# దేవుడు

దేవుడు మహా మహిమాన్వితుడు. ఆయన్ను మనము పూర్తిగా అర్థం చేసుకోలేము. ఆయన ఆది అంతాలు లేనివాడు. ఆయన సర్వాంతర్యామి. ఆయన లేని స్థలము లేదు. యోబు 11: 7 దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవుని గూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానముకలుగునా? దేవుడు పరలోకంలో నివసిస్తూ సర్వలోకాన్ని పరిపాలిస్తున్నాడు. బైబిల్ ఇలా చెబుతున్నది. యెషయా 66: 1 “యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము.” కీర్తనలు 47: 8 “దేవుడు అన్యజనులకు రాజైయున్నాడు దేవుడు తన పరిశుద్ధ సింహాసనము మీద ఆసీనుడై యున్నాడు.”

## 1. దేవుడు ఎలాంటి వాడు

### A. దేవుడు సర్వ సృష్టికర్త.

- నీవే, అద్వితీయుడవైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది. నెహెమ్యా 9:6 ;
- నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే. కీర్తనలు 139: 13

### B. దేవుడు సర్వ శక్తి సంపన్నుడు.

అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించిన వాడెవడు.మంటిమీద కుమ్మరివానికి అధి కారములేదా? రోమ 9: 19-21

- యెహోవా, భూమ్యాకాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్మ్యమును పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు. 1 దినవృ 29: 11
- మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు. ఎఫెసీ 3: 20

### C) దేవుడు సర్వజ్ఞుడు.

- మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికిలెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది. హెబ్రీ 4: 13
- దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు .. 1 యోహాను 3: 19

### D) దేవుడు పరిశుద్ధుడు.

- యెహోవావంటి పరిశుద్ధ దేవుడు ఒకడును లేడు నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు మన దేవునివంటి ఆశ్రయదుర్గమేదియు లేదు. 1సమూయేలు 2:2

### E) దేవుడు ఆత్మ.

- దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను. యోహాను 4: 24.

### F) దేవుడు ప్రేమ గల తండ్రి.

- మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించె చూడుడి; 1 యోహాను 3: 1

## 2. మనము ఎవరము?

### A) దేవుని సృష్టి

- నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను నీ కార్యములుఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది . నేను రహస్యమందు పుట్టిననాడు భూమి యొక్క అగాధస్థలములలో విచిత్రముగా నిర్మింపబడిననాడు నాకు కలిగిన యెముకలును నీకు మరుగై యుండ లేదు నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను నియమింపబడిన దినములలో ఒకటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను. కీర్తనలు 139: 14–16

## B) దేవుని సొత్తు

- మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు. విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. 1కోరింథీ 6: 19-20

## C) దేవుని ఆరాధించడానికి పిలువబడ్డాము.

- ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై యుండువాని యెదుట సాగిలపడి,యుగయుగములు  జీవించుచున్న వానికి సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి. ప్రకటన4: 10-11

## 3) నిర్ణయం తీసుకో

యేసు ఇలా అన్నాడు .... మత్తయి 22:37 అందుకాయన నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే.

యెహోషువా ఇలా అన్నాడు...యెహోషువ 24: 15 యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవని సేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవించెదరో, అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవిం చెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరె వరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అనెను.

నేడు నీవు నీ హృదయం లో క్రీస్తుకు స్థానం ఇవుము....ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను. ప్రకటన 3: 20_21